www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 3 సెప్టెంబర్ 2025

5

కోటిపల్లి వద్ద నిలకడగా గోదావరి

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత వారం రోజులుగా ఉధతంగా ప్రవహించిన వరద గోదావరి మంగళవారం నాటికి నిలకడగా ప్రవహిస్తోంది. రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో భయపడిన తీరప్రాంత వాసులు గోదావరి రెండు అడుగుల మేర వరదనీటి ప్రవాహం తగ్గడంతో ఊపిరి పీల్చుకున్నారు. అయితే గత రెండు నెలలుగా గోదావరి వరదనీటి ప్రవాహం పెరగడం, తగ్గడం వలన రేవులో ప్రయాణికుల పడవ ప్రయాణాలను పూర్తిగా నిలిపివేశారు. రేవులో ప్రయాణాలు నిలిచిపోవడంతో పంట్లు, పడవలు, ఒడ్డుకు చేరుకున్నాయి. వరద నీటి ప్రవాహం తగ్గినప్పటికీ ఇంకా గోదావరి ఉధృతంగానే ఉండ టంతో మత్స్యకారులు వేటకు వెళ్లే పరిస్థితి లేదు. ఐలాండ్ గ్రామీణ చేరిలంకలోను పరిస్థితి శాంతించడంతో ప్రస్తుతం లంక రైతులు తమ తమ పంట నష్టాలను అంచనా వేసుకుంటున్నారు.

ఉపాధికి ఊతమేదీ..?

- అటకెక్కిన కార్పొరేషన్ల రుణాల హామీ
- మంజూరు మాట మరచిన కూటమి సర్కార్
- దరఖాస్తుదారుల ఎదురుచూపులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పేదల స్వయం ఉపాధికి ఉపయోగపడే సబ్సిడీ రుణాలను అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ ఒక్క రుణం మంజూరు చేయలేదు. ఆర్భాటంగా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తోంది. అదిగో ఇదిగో అంటూ ఊరిస్తోంది. ఎప్పుడు ఇచ్చేదీ తేల్చకుండా గాల్లో మేడలు కడుతోంది. రుణాల మంజూరు కోసం లబ్ధిదారులకు ఎదురు చూపులే మిగిలాయి.

ఆర్భాటంగా ప్రకటనలు

నిరుద్యోగ యువతకు ఫ్లవర్ బొకే మేకింగ్ అండ్ డేకరేషన్, వర్మీకంపోస్టు అండ్ ఆర్గానిక్ మాన్యూర్, ప్లబింగ్ అండ్ ఎలక్ట్రిషియన్ సర్వీసెస్, వాటర్ రీ సైక్లింగ్, మొబైల్ రిపేరింగ్, సోప్అండ్ డిటర్జంట్ మేకింగ్, వెబిల్డింగ్ అండ్ ఫాబ్రికేషన్ యూనిట్, సోలార్ ఎనర్జీ సేల్స్, ప్రమోషన్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, జనరిక్ మందుల షాపులు, బ్యాటరీ ఆటోలు, బేకరీలు తదితర యూనిట్ల ద్వారా యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. స్వయం ఉపాధి యూనిట్లకు 50 శాతం సబ్సిడీతో రుణం ఇప్పించాలని నిర్ణయించింది. దీంతో దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులు ఈ పథకం తమకే దక్కాలని అనేక మంది ఎంఎల్ఎలు, మంత్రులతో సిఫార్సు చేయించారు. సబ్సిడీ రుణాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితా ఎంపిడిఒలు సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌లకు సిఫార్సులు చేశారు. సబ్సిడీ పోను మిగిలిన సగం రుణం కింద ఇవ్వాలని యూనిట్ల వివరాలతో పంపించారు. కానీ ఇప్పటి ఏ ఒక్కరికి రుణం మంజూరు కాలేదు. కార్పొరేషన్ల ద్వారా రుణాలిచ్చి యువతను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆర్భాటపు ప్రకటనలకే పరిమితమైందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది. ఎస్‌సి కార్పొరేషన్ రుణాల ప్రక్రియ దరఖాస్తు దశలోనే నిలిచిపోగా, బిసి, ఇబిసి రుణాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా సబ్సిడీ నగదు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారు.

వేలల్లో దరఖాస్తులు

2025-26 ఆర్థిక సంవత్సరంలో అర్హుల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులను ఆహ్వానించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలమంది వీటికి దరఖాస్తు చేస్తున్నా ప్రభుత్వం రుణాల మంజూరు విషయం పట్టించుకోవడం లేదు.

కాకినాడ జిల్లాలో...

బిసి కార్పొరేషన్ ద్వారా 1914 యూనిట్ల కోసం రూ.3,952 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 31,859 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.12.84 కోట్లు విలువైన 562 యూనిట్లు మాత్రమే మంజూరు చేసినా లబ్ధిదారులకు ఇవ్వలేదు. ఈ ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది. ఎప్పటికీ రుణాలు మంజూరు చేస్తారనేది నేటికీ స్పష్టత లేదు. ఇడబ్ల్యుఎస్ కార్పొరేషన్ ద్వారా 154 యూనిట్ల కోసం రూ.417 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 2,449 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.8.44 కోట్లు విలువైన 41 యూనిట్లు మాత్రమే మంజూరు చేసారు. కాపు కార్పొరేషన్ ద్వారా 763 యూనిట్ల కోసం రూ.2,824 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 21,454 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.5.93 కోట్లు విలువైన 238 యూనిట్లు మాత్రమే మంజూరు అయ్యాయి. ఎస్‌సి కార్పొరేషన్ రుణాల కోసం 798 యూనిట్లు లక్ష్యం కాగా 5533 మంది దరఖాస్తు చేసుకున్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో...

బిసి కార్పొరేషన్ ద్వారా 1374 యూనిట్ల కోసం రూ.2,887 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 16,408 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.5.22 కోట్లు విలువైన 234 యూనిట్లు మాత్రమే మంజూరు అయ్యాయి. ఇడబ్ల్యుఎస్ కార్పొరేషన్ ద్వారా 203 యూనిట్ల కోసం రూ.540 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 2,211 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.0.54 కోట్లు విలువైన 20 యూనిట్లు మాత్రమే మంజూరు చేసారు. కాపు కార్పొరేషన్ ద్వారా 557 యూనిట్ల కోసం రూ.2,715 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 8,193 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.4.53 కోట్లు విలువైన 174 యూనిట్లు మాత్రమే మంజూరు అయ్యాయి. ఎస్‌సి కార్పొరేషన్ రుణాల కోసం 891 యూనిట్లు లక్ష్యం కాగా 4,603 మంది దరఖాస్తు చేసుకున్నారు.

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో...

బిసి కార్పొరేషన్ ద్వారా 1394 యూనిట్ల కోసం రూ.2,954 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 15,147 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.5.87 కోట్లు విలువైన 246 యూనిట్లు మాత్రమే మంజూరు అయ్యాయి. ఇడబ్ల్యుఎస్ కార్పొరేషన్ ద్వారా 154 యూనిట్ల కోసం రూ.417 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 1657 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.0.24 కోట్లు విలువైన 12 యూనిట్లు మాత్రమే మంజూరు చేసారు. కాపు కార్పొరేషన్ ద్వారా 757 యూనిట్ల కోసం రూ.2,714 లక్షల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నారు. 15,644 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే రూ.4.62 కోట్లు విలువైన 158 యూనిట్లు మాత్రమే మంజూరు అయ్యాయి. ఎస్‌సి కార్పొరేషన్ రుణాల కోసం 1043 యూనిట్లు లక్ష్యం కాగా 3,295 మంది దరఖాస్తు చేసుకున్నారు.

తక్కువ ఖర్చుతో ఉన్నత విద్య

ప్రజాశక్తి - అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఉన్నత విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. విద్యార్థులు ప్రయివేటు కళాశాలల ఫీజు భారం లేకుండా ప్రభుత్వ సహకారంతో డిగ్రీ చదివే అవకాశాన్ని కల్పించడం కోసం స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పేరూరు ఉన్నత పాఠశాలలో తాత్కాలికంగా ఏర్పాటు చేయు టకు చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు అంశాలపై అధికారులు, ప్రిన్సిపల్‌తో సమావేశం నిర్వహించి సన్నాహక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక యువతకు ఉపాధి, పోటీ పరీక్షల సిద్ధతకు అవసరమైన విద్యా వాతావరణం కల్పించడం కొరకు తొలుతగా ఆలమూరు గ్రామానికి మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆశించిన స్థాయిలో విద్యార్థులు లేనందున రావులపాలెం కేంద్రంగా మార్చి ఉదయం జూనియర్ కాలేజీ మధ్యాహ్నం డిగ్రీ కాలేజీగా నిర్వహించేవారని అన్నారు. ప్రస్తుతం రావులపాలెంలో కూడా కేవలం 13 మంది విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారని, జిల్లా కేంద్రం అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు డిమాండ్ ఎక్కువగా ఉన్న దృష్ట్యా జిఓ 64 ప్రకారం స్థానికంగా ఆ యొక్క కళాశాలను స్థాపించాల న్న ప్రభుత్వ ఆదేశాల మేర కు పేరూరు లో కేటాయించి న స్థలంలో నిర్మాణానికి చర్యలు తీసు కున్నామన్నారు. తాత్కాలికంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఖాళీగా ఉన్న తరగతి గదుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి బిఎ, బికాం, బిఎస్‌సి కోర్సులను ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. డిగ్రీ విద్యార్థులకు కళాశాల నందు ఆర్ఒ వాటర్, మరుగుదొడ్ల వాష్ రూమ్ లో ప్రత్యేకంగా నిర్మించేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రవేశాలు పొందగోరేవారు 94911 91635, 9441481707, 9951678760 లలో సంప్ర దించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఒ కొత్త మాధవి, కళాశాల ప్రిన్సిపల్ వి.నరసింహస్వామి, తహశీల్దార్ అశోక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు, డైరెక్టర్లకు సన్మానం

సహకార సొసైటీల ద్వారా రైతాంగానికి మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, రాష్ట్ర నీటి పారుదల శాఖ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ అన్నారు. మాచర, కోరుమిల్లి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకారంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రైతులకు సొసైటీలు అవసరం ఎంతైనా ఉందని వారికి అవసరమైన ఎరువులు, రుణాలను, సకాలంలో అందించడంతోపాటు సొసైటీలను అభివృద్ధి పథంలో ముందుకు సాగేలా నూతన త్రిసభ్య కమిటీలు కృషి చేయాలన్నారు. మాచర సొసైటీ నూతన త్రిసభ్య కమిటీ అధ్యక్షులుగా గుర్రాల సత్యతారా కృష్ణ, డైరెక్టర్లుగా బడుగు నల్లబాబు, మామిడి శెట్టి సూర్యనారాయణ, అలాగే కోరుమిల్లి సొసైటీ నూతన త్రిసభ్య కమిటీ అధ్యక్షునిగా తుట్టపు లోవరాజు, డైరెక్టర్లుగా సవరపు రాంబాబు,లు ప్రమాణ స్వీకారంచేశారు. వారిని అనంతరం ఎంఎల్ఎ తదితరులుసన్మానించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, పుచ్చల శ్రీనివాస్, మోటుపల్లి బాపిరాజు, బలవ రెడ్డి సత్తిబాబు, పువ్వల చిట్టిబాబు, జనసేన నాయకులు తుట్టపు నాగరాజు, కోరుమిల్లి గ్రామ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, తదితరులు, పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఛైర్మన్, వైస్ ఛైర్మన్

ఇరిగేషన్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇరిగేషన్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ కరటూరి నరసింహారావు ఎస్ఇ గోపీనాథ్‌కు విన్నవించారు. మంగళవారం ధవళేశ్వరం నీటిపారుదల కార్యాలయం లో ఎస్ఇ గోపీనాథ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ లస్కర్లకు జీతాలు పెంచాలని, లస్కర్లను సంవత్సరంలో 10 నెలలే పనిచేస్తున్నారని అలా కాకుండా వారికి సంవత్సరం పూర్తిగా 12నెలలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఉన్నటువంటి పంటకాలువల్లో నీటి సంఘాలు ద్వారా గుర్రపు డెక్క తూటికాడ తొలగించే పనులు త్వరతగతిన జరుగుతున్నాయన్నారు. బొబ్బర్లంక వద్ద ఉన్న సెంట్రల్ డెల్టా పరిధిలోగల లొల్ల లాకుల ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్, అమలాపురం, గన్నవరం కాలువల పరిధిలో ఇరిగేషన్ సిబ్బంది తక్కువ ఉన్నందున రైతుల ఇబ్బందుల దష్ట్యా సాగు నీరు సక్రమంగా అందేందుకు తాత్కాలిక లస్కర్లను విధుల్లోకి తీసుకోవాలన్నారు. సాగునీటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఇని కోరారు. జిల్లాలోని ప్రధాన సమస్యల గురించి ఎస్ఇ గోపీనాథ్ తో చర్చించారు.

అడ్మిషన్ ఫీజ్ రాయితీ పొందిన కళాశాల విద్యార్థులు

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పిఎల్.ప్రశాంతి సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రిన్సిపల్ ఛాంబర్ నందు కళాశాల వ్యవస్థాపక దాత, ప్రవాస భారతీయుడు డాక్టర్ ఎంజిఆర్ విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, టెన్త్‌లో 500పై బడి మార్కులు సాధించి కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న 12 మంది సైన్స్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,434 అడ్మిషన్ ఫీజు చెల్లిం చారు. అలాగే ఆర్ట్స్ విద్యార్థులు ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ.1420 అడ్మిషన్ ఫీజ్ చెల్లించారు. ఫీజ్ ను కాశి ముని కుమారి చేతులు మీదుగా ప్రిన్సిపల్ లక్ష్మి ప్రశాంతికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా మొదటి సంవత్సరం అడ్మిషన్ ఫీజ్ చెల్లించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి దాత ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక విశ్వ కవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు అధ్యక్షతన వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యం లో మంగళవారం ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు, వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి, రసాయన శాస్త్ర అధ్యాపకులు జి.శ్రీనివాసులు, వృక్ష శాస్త్ర అధ్యాపకులు హేమలత, ప్రసన్న జ్యోతి, విజయ్ కుమార్ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు కొబ్బరి దినోత్సవాన్ని ఉద్దేశించి ఆర్థిక, ఔషధ విలువలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి, ప్రతి ఇంట్లో కొబ్బరినీళ్లను పానీయంగా ఇచ్చే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

పారిశుధ్య కార్మికుల జీతాల సమస్య పరిష్కరించాం

ప్రజాశక్తి - రామచంద్రపురం

సెలెట్‌రాజు ఇఒపిఆర్‌డి

తోటపేటలోని పారిశుధ్య కార్మికుల జీతాల సమస్యను పరిష్కరించామని ఇఒపిఆర్‌డి సెలెట్ రాజు మంగళవారం 'ప్రజాశక్తి'కి తెలిపారు. మండలంలోని తోటపేట గ్రామంలో నాలుగు నెలలుగా పారిశుధ్య కార్మికులకు జీతాలు అందక పనులు నిలిపివేసిన సంఘటనపై 'ప్రజాశక్తి'లో అటకెక్కిన పారిశుధ్యం పేరుతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎంపిడిఒ పద్మజ్యోతి ఇఒపిఆర్‌డి సెలెట్ రాజును విచారణ అధికారిగా నియమించారు. దీనిపై విచారణ చేపట్టి గ్రామంలోని గ్రామ కార్యదర్శిని ఇతర సిబ్బంది విచారించారు. దామిశెట్టి గంగా పురుషోత్తం వద్ద ఉంచిన జీతాల సొమ్మును, పంచాయతీ నుంచి పారిశుధ్య కార్మికులకు రావలసిన బకాయిలను గ్రామ సర్పంచ్ సహకారంతో తీసుకుని సోమవారం మొత్తం మూడు నెలలకు సంబం ధించిన జీతాలు పంపిణీ చేశామని ఇఒపిఆర్‌డి 'ప్రజాశక్తి' వివరించారు. అదేవిధంగా గ్రామంలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు దగ్గరుండి చేయిస్తున్నామన్నారు. డ్రెయినేజీలను శుభ్రపరిచామని వివరించారు. కార్మికుల జీతాలు చెల్లించడంతో వారంతా పనులకు హాజరవుతున్నారని ఇఒపిఆర్‌డి తెలియజేశారు.

జాబ్‌మేళాలో 127 మంది ఎంపిక

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎపిఎస్ఎస్‌డిసి, వికాస్ ల ఆధ్వర్యంలో మామిడి కుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు 227 మంది అభ్యర్థులు హాజరైనట్లు కళాశాల కరస్పాండెంట్ డివివి. సత్యనారాయణ తెలిపారు బెంగుళూరు, హైదరాబాద్, అమరావతి పట్టణాల్లో వివిధ కంపెనీలలో 127 మందికి ఉద్యోగాలకు అపాయింట్మెంట్ లెటర్లు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి డిఎస్‌డిఒ డి.హరి శేషు, వికాస్ మేనేజర్ జి.రమేష్, ఎపి ఎస్-

దీప్తి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న జాబ్ మేళా

ఎస్‌డిసి, వికాస్ స్టాఫ్, దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మోకారంగారావు, ప్లేస్మెంట్ ఆఫీసర్ జె.దుర్గా సురేష్ పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పామర్రు, యండగండి గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని వరి చేలు పొట్ట తగిలే దశలో ఉన్నందున ఈనెల 3న బుధవారం అన్ని రైతు సేవా కేంద్రాల్లో నూకలు మందు కలిపిన పొట్లాలు సరఫరా చేసేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. రైతులంతా సామూహికంగా గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా వరి పంటలో ఎలుకలు వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ హరిబాబు, శ్రీలక్ష్మి, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నన్నయ యూనివర్సిటీ విసికి చిత్రపటాన్ని బహుకరిస్తున్న జివి.రావు

విసికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జివి.రావు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ ఎస్.ప్రసన్న శ్రీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు విసిని యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా జివి.రావు ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా జివి.రావు మాట్లాడుతూ విద్యారంగానికి విసి ప్రసన్న శ్రీ అమూల్యమైన సేవలు చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

అప్పనపల్లిలో నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు



దాతకు చిత్రపటం అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామిని విశాఖకు చెందిన వోబిలిశెట్టి రవిచంద్ర బాలబాలాజీ, లీల వెంకట సత్యవాణి దంపతులు, దుర్గా సత్య సాయి వెంకట మనోజవ వాసవి శ్రీష కార్తీక, వారి కుటుంబ సభ్యులు మంగళవారం స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారు శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ లక్ష విరాళం అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

కార్టూ'నిజం'



వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

రామచంద్రపురంలో వైఎస్ఆర్ వర్ధంతిలో పాల్గొన్న ఎంపీ బోస్, సూర్యప్రకాష్

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ సిఎం డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. **రామచంద్రపురం:** వైఎస్ఆర్ వర్ధంతిని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి ప్రజా ప్రతినిధులు, ఎంపిపి అంబటి భవాని, మున్సిపల్ ఛైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, వాడ్రేవు సాయి ప్రసాద్, పెట్ట శ్రీనివాస్, వాసంశెట్టి శ్యామ్, అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు. **ఆలమూరు:** చెముడులంకలో వైసిపిగ్రామ కమిటీ ప్రెసిడెంట్ దొండపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి శేణులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** నగరం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. అప్పన శ్రీ రామకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నీతిపూడి బాల సత్య నారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్‌బాబు, కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి స్టాలిన్ బాబు, ఎం.రత్నం, వాన రాసి దొరబాబు, బొంతు గంగాజలం తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** స్థానిక పోలమ్మ చెరువు గట్టుపై ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శంకర్రావు, పెయ్యల చిట్టిబాబు, కాశి బాలముని కుమారి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగరలో వైసిపి విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు గూటం సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు అబ్బు, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, పుట్టా కృష్ణ బాబు, వైస్ ఎంపిపి గుణ్ణం భాను ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు. **కాట్రేనికోన :** మండల కేంద్రంలో ఓల్డ్ అయినాపురం డ్రైన్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి శ్రేణులు పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి కోలాటి సత్యవతి సత్యం, జడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్, సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు నల్ల నర్సింహమూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు మోకా చంద్ర నాగరత్నం తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:.** స్థానిక బాలయోగి పార్కులో గల వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, సర్పంచ్, ఎంపిటిసి ల సమాఖ్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, పెట్టా అప్పారావు, సర్పంచ్‌లు జొన్నాడ శ్రీదుర్గ, యర్రంశెట్టి రామచంద్రరావు,ఎంపిటిసి కొంకి ఏడుకొండలు,వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నేతలు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మండల వైసిపి అధ్యక్షులు విత్తనాల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** ముక్తేశ్వరం సెంటర్‌లో వైసిపి నాయకులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు మేడిశెట్టి శ్రీనివాసరావు, గన్నవరపు సాయి ప్రసాద్, గుత్తుల నాగబాబు, మట్టపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** స్థానిక వైసిపి కార్యాలయం వద్ద వైఎస్ఆర్ విగ్రహం వద్ద జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తదితరులు నివాళి అర్పించారు.

నగరంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కొండేటిచిట్టిబాబు

రావులపాలెంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జగ్గిరెడ్డి

అంబాజీపేట బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ విగ్రహం వద్ద నాయకుల నివాళి

నేరాలు ఘోరాలు

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒక వ్యక్తి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని వద్దిపర్రు గ్రామానికి చెందిన వీరవల్లి నాగేశ్వరరావు (64) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురైన జీవితం మీద విరక్తి చెందిన నాగేశ్వరరావు సోమవారం పురుగుల మందు తాగాడు. వెంటనే అతనిని తన కుమారుడు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. మంగళవారం పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

గోదావరిలో వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి -మామిడికుదురు

బి.దొడ్డవరంలో రవణం సాయిబాబు బహిర్భూమికి వెళ్లి కాలుజారి గోదావరిలో గల్లంతు అయ్యాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలు ఇవి.. సాయిబాబు ఒలుపు కార్మికుడు. ఈ ఘటనపై ఆయన కుమారుడు పల్లమ రాజు రెవిన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సాయిబాబు ఆచూకీ కోసం రెవిన్యూ అధికారులు 2 ఇంజిన్ పడవలు ఏర్పాటు చేసి గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇంకా అతని జాడ తెలియలేదు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ జి.నరేష్ తెలిపారు. ఆగస్టు 11న రావులపాలెం మండలం రావులపాడుకు చెందిన కటకం మోహన్‌రావు(52) రాజమహేంద్రవరం నుంచి స్వగ్రామం బైక్‌పై వస్తున్నారడు. ఆ సమయంలో 216ఎ జాతీయ రహదారిపై మండలంలోని జొన్నాడ ఆంజనేయస్వామి గుడి వద్ద ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం అతనిని ఢీకొంది. ఈ ప్రమాదంలో మోహన్ రావు గాయపడ్డాడు. అతనిని రాజమహేంద్రవరంలోని ప్రయివేటు ఆస్పత్రికి స్థానికులు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

కోడి కత్తితో దాడి కేసులో నలుగురి అరెస్టు

ప్రజాశక్తి-గోకవరం

ఇద్దరిపై కోడి కత్తితో దాడి చేసి గాయపరిచిన నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. గంగవరం మండలం ఒజుబండ గ్రామానికి చెందిన కుంజం సాయి వెంకట శివ వినాయక విగ్రహం నిమజ్జనం ఊరేగింపునకు వెళుతుండగా కృష్ణునిపాలెం పంచాయతీ రామన్నపాలెం శివారు హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద గోకవరం గ్రామానికి చెందిన నలుగురు బైకులపై వచ్చి కోడి కత్తితో బెదిరించి అతని వద్దనున్న సెల్ ఫోన్ లాక్కున్నారు. అక్కడ ఉన్న కొంతమంది వారిని ప్రతిఘటించగా భరత్, రాజేష్‌లపై కోడి కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి పారిపోయారన్నారు. దీంతో నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

రైలు పట్టాలపై గుర్తుతెలీని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి -కొవ్వూరు

పసివేదల -కొవ్వూరు రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు రైల్వే ఎస్ఐ పి.అప్పారావు తెలిపారు. మృతునికి 50 ఏళ్ల వయసు ఉంటుందన్నారు. మతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామన్నారు. వివరాలు తెలిసిన వారు 9490617090, 9948010061 నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

హత్య కేసులో ఏడేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-నల్లజర్ల

హత్య కేసులో చీపురుగూడెంకు చెందిన కూనపాము బాబూరావుకు ఏడేళ్ల జైలు శిక్ష పడినట్టు సిఐ బాలశౌరి తెలిపారు. 2021లో చల్లారి వెంకటేశ్వరరావు ఇంటి వద్ద కల్లు తాగేందుకు వెళ్లిన బాబూరావు డబ్బులు ఇవ్వకుండా గొడవ పడిన క్రమంలో ఇనుపరాడ్డుతో వెంకటేశ్వరరావు తలపై కొట్టి చంపినట్టు రుజువు కావడంతో తాడేపల్లిగూడెం డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్ట్ జడ్జి షేక్ సికిందర్ బాషా బాబూరావుకు జైలుశిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్టు సిఐ తెలిపారు.

మద్యం షాపు వద్ద ఘర్షణ ఒకరికి తీవ్రంగా గాయాలు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం పాత సినిమా హాలు సమీపంలో ఉన్న మద్యం షాపు వద్ద ఇద్దరు మధ్య ఘర్షణ జరిగింది. ఒక వ్యక్తిని మరో వ్యక్తి బీర్ బాటిల్తో పొడవడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. దాడి చేసిన వ్యక్తి అక్కడ నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై అన్నవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వివాదాస్పద ఫ్లెక్సీ ఏర్పాటుపై దళితుల ఆందోళన

ప్రజాశక్తి - మామిడికుదురు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అప్పనపల్లి మార్కెట్లో మంగళవారం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదమైంది. దీంతో దళితులు ఆందోళన చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరును వక్రీకరించి దళితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఫ్లెక్సీలో పేర్కొన్నారన్నారంటూ నగరం పోలీసులకు దళిత సంఘాలు ఫిర్యాదు చేశాయి. నగరం ఎస్ఐ ఎ.చైతన్య కుమార్ సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫ్లెక్సీ ముద్రించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. జనసేన నేత కంకిపాటి నరసింహారావు అక్కడికి చేరుకుని ఫ్లెక్సీ చించివేశాడు. ఈ ఆందోళనలో దళిత సంఘాల నేతలు గెద్దం కృష్ణమూర్తి, గెద్దం వెంకటేశ్వరరావు, బొంతు చందు, నక్కా బాలకృష్ణ, బత్తుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి

▸ జిల్లా రొయ్యల పరిశ్రమల పర్యవేక్షణ తనిఖీ కమిటీ సభ్యులకు కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో రొయ్యల ఫ్యాక్టరీలు నిర్వహిస్తున్న యాజమాన్యాలకు తప్ప నిసరి అన్ని రకాల అనుమతులు పొందటంతో పాటు, పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను తప్పని సరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రొయ్యల పరిశ్రమల పర్యవేక్షణ తనిఖీ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల సిఫుడ్ సెక్టార్‌లో బాండెడ్ లేబర్ వంటి తదితర అంశాలు అమల్లో భాగంగా, పర్యావరణ కాలుష్య నియంత్రణ చర్యలు, అనుమతులు పర్యవేక్షణ తనిఖీ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఆరుగురు సభ్యులతో జిఒ 123ను ఈ ఏడాది మే 18న విడుదల చేసింద న్నారు. వీరికి అదనంగా కలెక్టర్ కమిటీ అధ్యక్షులుగా, మరో ఐదు శాఖల అధికారులను ఈ పర్యవేక్షణ తనిఖీ కమిటీలో నియ మించారన్నారు. ఈ కమిటీకి నోడల్ అధికారిగా అసిస్టెంట్ కమి షనర్ ఆఫ్ లేబర్ సభ్యులుగా జిఎం డిఐసి మత్స్యశాఖ జెడి జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్, ఎంపెడా అధికారులు డిఎంహెచ్ఒ ఉన్నారన్నారు. ఈ కమిటీ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా జిల్లా లో తనిఖీలు 8 కాంపోనెంట్స్ ప్రకారం స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్ నిర్వహిస్తున్నది లేనిది, కనీస వేతనాలు అమలు చేస్తున్నది లేనిది కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల మేరకు వేస్ట్ వాటర్, వ్యర్థాల నిర్వహణ చేపడుతున్నది లేనిది క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నిర్దేశిత ప్రొఫార్మాలో రిమార్కులను నమోదు చేస్తుంద న్నారు. ఆ ప్రకారం గుర్తించిన పలు లోపాలను ఆయా అధికారులను అడిగి తెలుసుకుని తీసుకున్న చర్యలను సమీక్షించారు. రొయ్యల ఫ్యాక్టరీల యాజమాన్యాలకు రి మార్కుల పై విధించిన జరిమానాల చెల్లింపు, లోపాలు దిద్దు బాటుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలపై రెండు మాసాలకు మరలా తనిఖీ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహి స్తామన్నారు. రొయ్యల ఫ్యాక్టరీల పర్యావ రణానికి హాని కలిగించకుండా ఉండటానికి, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అనుమతి తప్పనిస రన్నారు. ఫ్యాక్టరీల నుండి వచ్చే వ్యర్థ జలాలు గాలి కాలుష్యంపై నియంత్రణ కోసం కాలుష్య నియంత్రణ మండలి అనుమతితో పాటు నడుపు కోవడానికి భవన నిర్మాణానికి పంచాయతీ అనుమతి పొందాలని అన్నారు. ప్రాసెస్డ్ ఫుడ్ ప్రాడక్ట్స్ ఎగుమతి అభివృద్ధి సంస్థ రొయ్యలను ఎగుమతి చేయాలంటే, ఎంపెడాలో రిజిస్టర్ చేసుకోవడం తప్పనిసరన్నారు. ఈ ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేసి, శుద్ధి చేసిన తర్వాతనే నీటిని బయటకు పంపించాలనీ ఘన వ్యర్థాలు రొయ్యల వ్యర్థా లు, ప్యాకేజింగ్ మెటీరియల్ వంటి ఘన వ్యర్థాలను సరిగ్గా సేకరించి, వాటిని పర్యావరణా నికి హాని కలగకుండా నిర్మూలించాలి లేదా రీసైకిల్ చేయా లన్నా రు. ప్రాసెసింగ్ యూనిట్లలో దుర్వాసన రాకుండా ఉండటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ శాఖల తనిఖీలు నిర్వహణ ఫ్యాక్టరీలలో పర్యా వరణ నిబంధనలు సరిగ్గా పాటిస్తున్నాయో లేదో తెలుసుకోవడానికి వివిధ ప్రభుత్వ శాఖలు క్రమం తప్పకుండా తని ఖీలు చేపట్టాల న్నారు. ఫ్యాక్టరీలోని పరిశుభ్రత, ఆహార భద్రత నాణ్యత ప్రమాణాలను తని ఖీ చేయాలన్నారు. ఫ్యాక్టరీల లో ప్రాసెస్ చేసే ఆహారం నాణ్యత భద్రత ఉండాలని తనిఖీల ద్వారా ఫ్యాక్టరీలు పర్యావ రణాన్ని కాపాడటంతో పాటు, నాణ్యమైన ఉత్పత్తులను అందించడానికి కృషి చేస్తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జివివిఎస్.నారాయణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ టి.నాగలక్ష్మి, జిల్లా మత్స్యశాఖ అధికారి జివి.శ్రీనివాసులు, డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

కుంగ్ ఫూ మాస్టర్ సత్తిబాబుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - ఆలమూరు

బోధిధర్మ అవార్డు అందుకున్న సత్తిబాబు

ఇటీవల విజయవాడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన బోధిధర్మ అవార్డుకు జొన్నాడకి చెందిన కుంగ్ పూ మాస్టర్ కె.సత్తిబాబు ఎంపిక య్యారు. ఎపి, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడుకు చెందిన మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీంల నేతృత్వంలో ఈ యొక్క కార్యక్రమం జరిగింది. మొత్తం సౌత్ జోన్ నుంచి సుమారు 40 మంది మాస్టర్స్‌కు మాత్రమే ఈ అవార్డు దక్కింది. అందులో జొన్నాడ నుంచి వారియర్ మాంక్స్ కుంగ్ ఫ్యూ మాస్టర్ కె.సత్తిబాబు ఎంపికవ్వడం విశేషం. సత్తిబాబు మాట్లాడుతూ గడచిన 15 ఏళ్లుగా జొన్నాడ మార్షల్ ఆర్ట్స్ కేంద్రంలో ఎంతో మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే పలువురిని ఛాంపియన్లుగా తయారు చేసిన ఘనత వారియర్ మాంక్స్ కుంగ్ ఫ్యూ సంస్థకి దక్కుతుందన్నారు. ఈ అవార్డు లెజెండ్రీ కింగ్ సీనియర్ మాస్టర్ కె.జిలాని చేతుల మీదుగా తీసుకోవడం సంతోషంగా ఉందని మాస్టర్ కె.సత్తిబాబు తెలిపారు.

న్యాయం చేయాలని మహిళ ఫిర్యాదు

ప్రజాశక్తి - అమలాపురం

తన కుమారునితో ఇంటి బయట నిరీక్షిస్తున్న మహిళ

నాకు, నా కుమారునికు నా భర్త తరపు బంధువుల నుంచి రక్షణ కల్పించాలని, న్యాయం చేయాలని మహిళ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేసింది. వివరాలు ఇవి.. అమలాపురం పట్టణం జానకిపేట సంబంధించి దళిత మహిళ నౌండ్రు మీనాక్షి భర్త అనారోగ్యంతో 2023లో మరణించారు. అప్పటి నుంచి నా భర్త తరపు బంధువులైన నా మరుదులు నౌండ్రు రమేష్, రాజేష్, రవితేజ, నరేష్, అత్త నౌండ్రు సత్యవతి, ఆడపడుచు ఐశ్వర్య తదితరులు నా భర్త స్వార్జితమైన ఇంటిలోకి నన్ను, నా కుమారుడను రానివ్వకుండా బయట గెంటేశారని మీనాక్షి తెలిపింది. నాకు న్యాయం చేయాలని పోలీసుల్ని ఆశ్రయించానని అయినప్పటికీ కూడా నాకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేసింది. నన్ను ఇంట్లో రానివ్వడం లేదని ఎన్నిసార్లు తిరిగినా నన్ను బయటికి గెంటేస్తున్నారని చెప్పింది. ఈ నెల 1న నా ఇంట్లోకి నేను వెళ్తుండగా నన్ను వెళ్లనివ్వకుండా నా మరుదులు, అత్త, ఆడపడుచు తీవ్ర ఇబ్బందులు గురి చేశారని తెలిపింది. నేను కాలకృత్యాలకు వెళుతున్నప్పుడు కూడా వీడియోలు చిత్రీకరించి ఇబ్బందులు గురిచేశారని తెలిపింది. రాత్రి 11 గంటల వరకు ఆరు బయటే కూర్చో బెట్టి దుర్భాషలాడారని, తాగడానికి మంచినీళ్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు నన్ను గురిచేశారని తెలిపింది. పోలీసులకు ఫోన్ చేసి నన్ను అక్కడి నుంచి వెళ్లిపోమని బలవంతం చేస్తూ చంపేస్తామని బెదిరించారని తెలిపింది. నా భర్త ఇంటిలో నన్ను, నా కుమారుడను నివసించనివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపింది. పోలీసులు నా భర్త ఇంటిలో నేను, నా కుమారుడు నివసించడానికి అవ కాశం కల్పించాలని, నా భర్త తరపు బంధువులు నుంచి రక్షణ కల్పించి న్యాయం చేయాలని విన్నవించింది. ఈ సందర్భంగా అమలాపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సోమ వారం రాత్రి ఫిర్యాదు చేసింది. దీనిపై సిఐ వీరబాబు మాట్లాడుతూ బాధితురాలు మీనాక్షి నుంచి తనకు ఫిర్యాదు అందిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వేట్లపాలెంలో వసంతరావు దంపతులనున సన్మానిస్తున్న గ్రామస్తులు

రిటైర్డ్ ఎఆర్ఎస్ఐ వసంతరావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - కాట్రేనికోన

రాజమహేంద్రవరంలోని ఎఆర్ఎస్ఐగా ఉద్యోగ విరమణ చేసిన కడలి వీర భోగవసంతరావును మంగళవారం ఆయన స్వగ్రామం కాట్రేనికోన శివారు వేట్లపాలెంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. స్థానిక శెట్టిబలిజ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో వసంతరావు, సూర్య లక్ష్మీకుమారి దంపతులను సత్కరించారు. వసంతరావు 40 ఏళ్లకు పైగా పోలీసు రిజర్వ్ డిపార్ట్మెంట్లో సేవలు అందించారని మండల వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు శీలం సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పిల్లి ప్రసాద్, కెవివి.సత్యనారాయణ, స్థానిక పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేదునూరులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఒ భారతి లక్ష్మి

2027 నాటికి టిబి నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి - అయినవిల్లి

2027 నాటికి టిబి ని పూర్తిగా నిర్మూలించడమే విముక్త భారత్ లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఒ భారతి లక్ష్మి అన్నారు. మంగళవారం అయినవిల్లి మండలంలోని నేదునూరు జడ్‌పి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అంటువ్యాధి అయిన క్షయ,టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. టిబి లక్షణాలు సంక్రమించే విధానాలను తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి విద్యార్థులకు వివరించారు. టిబి అనేది అంటువ్యాధని దీనికి సరైన పోషకాహారం, చికిత్స తీసుకుంటే నివారించవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా ఆల్కహాల్ సేవించేవారు, పొగ తాగేవారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి వారికి ముందుగానే పరీక్షలు నిర్వహించి టిబిని అరికట్టవచ్చునన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, హెల్త్ టిబి సూపర్‌వైజర్ దుర్గాప్రసాద్ అయినవిల్లి ప్రాథమిక వైద్యాధికారి సంతోష్ కుమార్, పిహెచ్‌సి సూపర్‌వైజర్ సుధాకర్, నేదునూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణతో దళితుల ఐక్యతపై కుట్ర

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధ్యక్షులు ఆర్ ఎస్ రత్నాకర్ అన్నారు. అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు కొంకి వెంకట్రావు, నెల్లి సూరిబాబు, గుర్రాల రాంబాబు, యెనుముల సత్తిబాబు, చీకరిమిల్లి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పాతఇంజరంలో పుస్తకాల పంపిణీ

డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని కేక్ కట్‌చేశారు. జనసేన పార్టీ శ్రేణులు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

ఐ.పోలవరం: పాతఇంజరం, జి.వేమవరం గుత్తెనదీవి తదితర పంచాయతీల వద్ద పవన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పాతఇంజరంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, వైస్ ప్రెసిడెంట్ పేరాబత్తుల వెంకట రమణ సమక్షంలో రంగా యూత్ ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను, పెన్నులు పంపిణీ చేశారు. మిగతా పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు, నగదును అందజేశారు. కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు మద్దింశెట్టి పురుషోత్తం, నల్లా సుదర్శనరావు, చోడిశెట్టి నాగబాబు, గుత్తెనదీవి సొసైటీ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పరిధి 18 గ్రామాల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** స్థానిక శ్రీ కష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపం నందు పట్టణ పార్టీ టౌన్ అధ్యక్షుడు కర్రా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు కూటమి నాయకులు చెల్లి అశోక్, దాట్ల పథ్వి , ఎఎంసి ఛైర్‌పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ పాల్గొని కకు కట్ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం ముమ్మిడివరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గోదశి పుండరీష్, గుద్దటి జమ్మిమదాల శ్రీధర్, పొద్దుకు బాలు, అడబాల సతీష్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** పట్టణంలో, మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. 100 మంది వికలాంగులుకు దుప్పట్లను అందజేశారు. **కొత్తపేట:** పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా వాడపాలెం గ్రామానికి చెందిన త్సామా సుభాష్ మోటార్ బైకు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలిసిన ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆస్పత్రిలో ఉన్న యువకుడిని పరామర్శించారు. **రామచంద్రపురం:** పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్, రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించారు. **కపిలేశ్వరపురం:** అంగర గాంధీ సెంటర్ లో జనసేన నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ళ లీలాక పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి గాజు గ్లాసులను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెదపల్లకు చెందిన కూటమి నేతలు ఆధ్వర్యంలో మంగళవారం వాడపాలెం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు నివాసానికి వెళ్లి ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు తీసుకుంటున్న చర్యలపై ఆయన్ని అభినందించారు. అలాగే పెదపల్ల ఎస్సి పేట అభివద్ధికి ప్రభుత్వం ద్వారా సహకరించి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు జాస్తి భాస్కరరావు, గ్రామ సర్పంచ్ సత్యశ్రీ మెహర్ ప్రసాద్, అల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దోమల లార్వా నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

లూటుకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మాకనపాలెం నందు మంగళవారం సర్పంచ్ మద్దాల బాబురావు పర్యవేక్షణలో దోమల లార్వా నిర్మూలనకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా దోమ గుడ్డు లార్వా ను అరికట్టుటకు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లోనూ, మురికిగుంటల లోనూ ఏబేట్ స్ప్రే పిచికారీ చేశామని హెల్త్ సూపర్‌వైజర్ ఉమామహేశ్వర రావు తెలిపారు కార్యక్రమంలో సెక్రెటరీ డి.సురేష్, మద్దాల ప్రభాకర్ పాల్గొన్నారు

సుబ్రహ్మణ్యం, వెస్లీల సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన సుబ్రహ్మణ్యం ఐఎఎస్, జాన్ వెస్లీ ఐపిఎస్‌ల ఆర్శనీయమని సేవలందించారని రాజ్యాంగ పరి రక్షణ సమితి పేర్కొంది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో శరత్ ఆధ్వర్యంలో మంగళవారం సుబ్రహ్మణ్యం ఐఎఎస్, జాన్ వెస్లీ ఐపిఎస్ ల 16వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పెనుమాల సుధీర్, ఎం.ఆశీర్వాదం, దుక్కిపాటి సూర్యనారాయణ, పెట్టా శ్రీనివాస్, తాటిపాక దుర్గ బాబు, ఇసుకపట్ల పాపా రావు,జనిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోడరన్ డిగ్రీ విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాజమహేంద్రవరంలో మంగళవారం అమరావతి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఇండస్ట్రియల్ టూర్ నందు రామచంద్రపురం పట్టణానికి చెందిన మోడరన్ డిగ్రీ కాలేజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, స్పోక్ పర్సన్ కిరణ్, సంస్థ ఇంచార్జ్ లోకేశ్వరి విద్యార్థులకు జాబ్ ఎర్నింగ్ స్కిల్స్ వివరించారు. కార్యక్రమంలో తమ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ బీకాం, బిఎస్‌సి, బిసిఏ విద్యార్థులు సుమారు 100 మంది పాల్గొన్నారని మోడరన్ కాలేజీ అధినేత జివి రావు, ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి.మాణిక్యం తెలిపారు. కార్యక్రమంలో బయాలజీ ఫ్యాకల్టీ సత్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంఎల్ఎ చిట్టబ్బాయి జయంతి

ప్రజాశక్తి - అమలాపురం

మాజీ ఎంఎల్ఎ కుడిపూడి చిట్టబ్బాయి జయంతిని వైసిపి శ్రేణులు ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిట్టబ్బాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, పార్టీ పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు సంసాని వెంకట చంద్రశేఖర్. చిట్టబ్బాయి సతీమణి అరుణ. ఎంఎల్‌సిలు కుడిపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఐదు రోజుల వర్క్‌షాప్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఎపిఎస్ఎస్‌డిసి సహకారంతో 2వ ఏడాది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ డేటా సైన్స్ విద్యార్థులకు 'ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్' అనే అంశంపై ఐదు రోజుల వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభం అయింది. ఎపిఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ట్రైనర్ ఎస్.వరప్రసాద్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్లు డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ ఎస్.రమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సిఎం వైఎస్ఆర్‌కు ఘన నివాళి

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం పలుచోట్ల ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

బిక్కవోలులో మాజీ ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పేదలకు బియ్యం పంపిణీ చేశారు. తొలుత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. **గోకవరం** ఎంపిపి సుంకర శ్రీవల్లి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రాలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. **చాగల్లు** వైసిపి మండల అధ్యక్షుడు మట్ట వెంకట్రావు, ఎంపిపి మట్టా వీరాస్వామి, వెంకట్రావు వాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. **నిడదవోలు** మాజీ ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు నివాళులు అర్పించారు. ప్రభుత్వాసు పత్రిలో రోగులకు అన్నదానం, రొట్టెలు, పండ్లు అందజేశారు. **పెరవలి** ఎంపిపి కె.సీతారాం ప్రసాద్, వైసిపి మండల అధ్యక్షుడు గండేపల్లి రామకృష్ణ, ఎంపిటిసిలు బొకే వెంకటేశ్వర్లు, పల్లేటి రవి, గంగోలు జోసెఫ్, కోర్ల ఉదయ్ భాస్కరరావు, పంపన అంజి, ఏడిద సత్యనారాయణ పాల్గొన్నారు.**ఉండ్రాజవరం** జెడ్‌పిటిసి నందిగం భాస్కర రామయ్య తదితరులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. పాలంగి, దమ్మెన్ను, చివటం, చిలకపాడులో వైఎస్ విగ్రహాలకు పూలమా లలు వేసి, నివాళు లర్పించారు. **కొవ్వూరులో** మాజీ ఎంఎల్ఎ తలారి వెంకటరావు నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.

కొవ్వూరులో పాల్గొన్న మాజీ ఎంఎల్ఎ తలారి

దివ్యతేజ విద్యానికేతన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఈ నెల 5న పురస్కరించుకుని మంగళవారం అమలాపురం మండలం సాకుర్రు దివ్య తేజ విద్యానికేతన్‌లో ఆయన చిత్రాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. కరస్పాండెంట్ ముమ్మిడి ప్రతాప్ కుమార్, డైరెక్టర్ ముమ్మిడి కమల మాట్లాడుతూ సర్వేపల్లి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియ జేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాకుర్రు లో సర్వేపల్లి భారీ చిత్రం చుట్టూ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది

మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.24/2016 in O.S.88/2009

Between:
గోళ్ళ నూకరాజు ...DHr
And
రేలంగి కనకరత్నం ...JDr

DHr అయిన గోళ్ళనూకరాజు గారు JDr అయిన రేలంగి కనకరత్నం, W/o. సూర్యనారాయణ, ధర్మవరము గ్రామము, ప్రత్తిపాడు మండలము అను వారిపై గౌరవనీయ ప్రత్తిపాడు జూనియరు సివిలు E.P.24/2016 in O.S.88/2009 అను కేసును దాఖలు చేసారు. ఆ కేసులో JDr అయిన రేలంగి కనకరత్నం కోర్టు వారి నుండి ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు పంపినా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున JDr హాజరుకై కోర్టు వారు **ది.04-9-2025** వ తేదీన వాయిదా వేసియున్నారు. **ది.04-9-2025** వ తేదీన ఉదయం **గం॥ 10.30 ని॥లకు** JDr స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియచేయవలెనని, లేని ఎడల JDr పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయడమైనది.

ఆడారి సుగుణ
అడ్వకేటు ప్రత్తిపాడు,
సెల్: 9866045389

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు **శ్రీ మానుకొండ రాఘవేంద్ర రావు గారి** సంజాయిషీ పై యావన్మందికీ తెలియచేయునది ఏమనగా, నా క్లయింటు యొక్క ఆస్థికి సంబందించిన ఒరిజినల్ రిజిష్టర్డ్ దస్తావేజుల్లు **1) 1/2004 మరియు 2) 5767/2007 రు, ది.04/08/2025 వ తేదీన** కాకినాడ సర్పవరం జంక్షన్, మహేంద్ర స్వీట్‌స్టాల్ సందులోగల ఆయన హాస్పటల్ "రాఘవేంద్రా చెస్టు క్లీనిక్" నుండి SRMT Mall దగ్గరలో గల Xerox షాపులో కాపీలు తీయించుటకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో పడిపోయినవి యివి ఎవరికైనా దొరికిన చో ఈ క్రింది ఎడ్రస్‌కు తెలియచేయవలెను, తగిన బహుమతి యివ్వబడును. ఒకవేళ దొరికిన వారు సదరు దస్తావేజులతో మిస్‌లీడ్ చేసిన యెడల నా క్లయింటును బైండు చేయవని తెలియచేయడమైనది.

గెద్దం శ్రీనాధ్ అడ్వకేట్
#69-6-43/3, రాజేంద్ర నగర్, న్యూ గైగొలుపాడు, కాకినాడ,
సెల్: 94401 12384, 79891 09046

PUBLIC NOTICE

(Correction of Candidate and Parent Names in ICSE Records - 2025)

Public Notice is hereby given on behalf of **Ms. Shaik Mohammad Nafisa,** daughter of **Sri Shaik Javurrehman** and **Smt. Beebi Sajida,** a student of **St.Joseph's Convent School, Kakinada (AP024),** who appeared for the **ICSE Class X Examination - 2025 under Unique ID: 8601583 and Index No. 1255186/055;** has been issued a **Pass Certificate Cum Statement of Marks (Certificate No. TY 40242158)** that incorrectly records her name and parentage as:
1. Candidate: Mohammad Nafisa
2. Mother: Sajida Begum
3. Father: Ziaur Rehman
As per the Officeial **Birth Certificate, (ID: 53301-B-352327)** Issued by Kakinada Municipal Corporation, Andhra Pradesh, the Correct details are:
1. Name: "SHAIK MOHAMMAD NAFISA"
2. Mother: "BEEBI SAJIDA"
3. Father: "SHAIK JAVURREHMAN"
All concerned authorities are requested to amend the official records accordingly. The undersigned parents **indemnify and hold harmless** CISCE, New Delhi, and St. Joseph's Convent School, Kakinada, from any claims arising from these corrections.
objections, if any, must be lodged **in writing within seven (7) days** of publication to the undersigned. In the absence of objection, the corrections will be effected.

KARRA VENU, ADVOCATE
D.No. 21-5-16/4, Indanavari Street
Salipeta, KAKINADA. Cell: 9849548272

IN THE COURT OF THE VIITH JUNIOR CIVIL JUDGE RAJAMAHENDRAVARAM

OS.No.528 of 2024

Between:-
Thota Parvathi
Thota Ramu ...Plaintiffs
And
1. Khandavalli. Bapanamma
2. Chintapalli. Madhusudhn reddy Chintapalli. Madhusudhana reddy, C/o chintapalli. Manikyam, Hindu, aged 36 years, D. N. 85-51-181,flat. No. G -1,Model colony,V. L. Puram putas primavera,. Rajamahendravaram. E.G. District.
3. Devani. Balaji
4. K. P. A. Pradeep ...Defendents

To.
D.No.2: Chintapalli. Madhusudhana reddy, C/o chintapalli. Manikyam, Hindu, aged 36 years, D. N. 85-51-181,flat. No. G-1, Model colony, V.L.Puram putas primavera,. Rajamahendravaram. E.G. District.

Where as the above named plaintiffs haa instituted a injunction suit against defendents. The defendent No. 2 is here by summoned to appear un the court in person or by a pleader duly instructed and above to answer all material question relatingto the suit or who shall be accompanied by in person on the day to **4-09-2025 at 10.30** a.m in the forenoon to answer the claim and at the day fixed for your appearance is appointed for the final disposal of the suit defendent No.2 must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which defendent No. intend to real in support defendent No. 2 defense The plaintiffs filed the above original suit for injunction against defendents. Defendent No. 2 and the said matter is posted to **dt. 4-09-2025** for defendent No. 2 appearance. You are therefore thereby directed to appear before the court on the above said dateat. **10.30 A.M** either in person or through your counsel, failing whichthe matter will be decided in your absence as per law.

(By order of the Honourable court)

Sujatha Sesetti
Advocate
Rajamahendravaram